www.toliadugudaily.com
www.epaper.toliadugudaily.com

# తొలిఅడుగు

తెలుగు దిన పత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 196 | శనివారం | 07 - 12 - 2024 | ఎడిటర్ : పి. జయరాం | పేజీలు : 8 | వెల : 4

## అంబేద్కర్ కు ఘన నివాళి



3

### ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్

## నేలమట్టం




తొలిఅడుగు, (సికింద్రాబాద్) సికింద్రాబాద్‌లోని జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కౌకుర్ డీఎన్ఆర్ ఫంక్షన్ హాల్‌లో హైడ్రా అధికారులు కూల్చివేతలు చేశారు. ప్రభుత్వ స్థలంలో నాలాపై అక్రమంగా ఫంక్షన్ హాల్

2

## అటవీ ప్రాంతాల్లో హై అలర్ట్

– అడుగడుగూ జల్లెడ పడుతున్న భద్రతా బలగాలు



తొలిఅడుగు, (ములుగు / ఛత్తీస్‌గఢ్) ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోనీ అటవీ ప్రాంతాల్లో హై అలర్ట్ కొనసాగుతోంది. డిసెంబర్ 2 నుంచి 8వ తేదీ వరకు మావోయిస్టులు పీఎల్‌జీఏ నిర్వహించాలని పిలుపునిచ్చిన నేపథ్యంలో రాష్ట్ర సరిహద్దులోని అటవీ ప్రాంతాలను భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం పూసుగుప్ప-వద్దిపాడు ప్రధాన

2

### రెండు వేల మంది సిబ్బందితో

## ఎస్డీఆర్ఎఫ్ ప్రారంభించిన సీఎం




తొలిఅడుగు, (హైదరాబాద్) రాష్ట్రంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా విజయోత్సవాల్లో భాగంగా ఇవాళ రాష్ట్ర విపత్తు నిర్వహణ దళాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ మేరకు ఆయన ఎన్టీఆర్ మార్గ్ వద్ద జెండా ఊపి ఎస్డీఆర్ఎఫ్ వాహనాలు, బోట్లను ప్రారంభించారు. అనంతరం హెచ్ఎండీఏ మైదానంలో ఏర్పాటు చేసిన ఎస్డీఆర్ఎఫ్ స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమంలోని ఎస్డీఆర్ఎఫ్ లోగోను ఆవిష్కరించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ దళం రెండు వేల మంది సిబ్బందితో ఏర్పాటైంది. రాష్ట్ర ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్‌కు రూ.35.03 కోట్లు మంజూరూ చేసింది. విపత్తు సమయంలో బాధితుల రక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎస్డీఆర్ఎఫ్?ను

## ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక



తొలిఅడుగు, కాలినిన్‌గ్రాడ్: భారతీయ నౌకాదళంలోకి కొత్త యుద్ధ నౌక వస్తోంది. ఐఎన్ఎస్ తుషిల్ డిసెంబర్ 9న నేవీలో కలవనున్నది. రష్యాలోని కాలినిన్‌గ్రాడ్‌లో ఆ నౌకను జలప్రవేశం చేయను

2

## భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్



తొలిఅడుగు, న్యూఢిల్లీ : భారత్, బంగ్లాదేశ్ దేశాల మధ్య ఉద్రిక్త పరిస్థితులు క్రమంగా పెరుగుతున్నాయి. అందుకు బంగ్లాదేశ్ ఆర్మీ పశ్చిమ బెంగాల్ సరిహద్దుల్లో బైరక్టార్ కిల్లర్ డ్రోన్‌ను మోహరించడమేనని చెప్పవచ్చు. బంగా ్లదేశ్ ఆర్మీ మోహరింపుతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తత పెరిగింది. ఈ ప్రాంతం భారతదేశంలో చాలా సున్నితమైనదిగా

2






# తెలంగాణ తల్లికి కొత్త రూపం

- రాచరిక ఆనవాళ్లు లేకుండా తెలంగాణ తల్లి విగ్రహం.!
- తెలంగాణ తల్లి విగ్రహం రూపులేఖల విషయంలో సీఎం రేవంత్ రెడ్డి చాలా జాగ్రత్తలు

తొలిఅడుగు, హైదరాబాద్ : తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను ప్రభుత్వం విడుదల చేసింది. సచివాలయంలో ఏర్పాటు చేస్తున్న తెలంగాణ తల్లి విగ్రహ నిర్మాణ పనులను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 9వ తేదీన తెలంగాణ తల్లీ విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారు. ఈ నేపథ్యంలో తాజాగా విగ్రహ నమూనాను ప్రభుత్వం విడుదల చేయగా, యావత్ తెలంగాణ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.సరిగ్గా డిసెంబర్ 9వ తేదీన, ఆనాటి కేంద్రమంత్రి చిదంబరం తెలంగాణ రాష్ట్ర ప్రకటన చేసిన రోజు కాగా, ఆదేరోజున తెలంగాణ తల్లి విగ్రహ ఆవిష్కరణ చేయడం విశేషం. ఈ శుభ సందర్భాన్ని రాష్ట్ర పండుగలా చేయాలని నిర్ణయించింది రేవంత్ సర్కార్. సబ్బండ

2

## ములుగు ఎన్‌కౌంటర్‌పై కీలక ప్రకటన

తొలిఅడుగు, (ములుగు) ములుగు జిల్లా ఏటూరు నాగారం మండలం చల్పాక అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌పై మావోయిస్టు పార్టీ కీలక ప్రకటన విడుదల చేసింది. మావోయిస్టు పార్టీ దళం 30వ తేదీన అక్కడ బస చేసింది నిజమేనని, వారిపై విషప్రయోగం చేసి హతమార్చారని ప్రకటించారు. ఆ ఎన్‌కౌంటర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం – ఆ పార్టీ నేతలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఆ ఎన్‌కౌంటర్‌కు

2





భారత కమ్యూనిస్టు పార్టీ(మావోయిస్టు)
తెలంగాణ రాష్ట్ర కమిటీ

పత్రికా ప్రకటన తేది:05.12.

## డీజిల్ ఆటోలకు సిటీలోకి నో ఎంట్రీ!

తొలిఅడుగు, (హైదరాబాద్) హైదరాబాద్‌ను ఆనుకొని ఉన్న గ్రామాలను పురపాలికల్లో విలీనం చేసేందుకు మార్గం సుగమమైంది. సమీపంలోని గ్రామ పంచాయతీలను మున్సిపాలిటీల్లో రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేయడాన్ని హైకోర్టు సమర్థించింది. గ్రామ పంచాయతీలను పురపాలికల్లో విలీనం చేయడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్లను కొట్టేసిన హైకోర్టు, ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ ప్రకారం విలీనం జరిగిందని చెప్పింది. పాలనలో భాగంగా చట్టాలు తెచ్చే అధికారం అసెంబ్లీకి ఉందని

2



# ఇండియన్ నేవీలోకి ఐఎన్ఎస్ తుషిల్ యుద్ధనౌక

మొదటిపేజీ తరువాయి
న్నారు. ఈ కార్యక్రమంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాల్గొంటున్నారు. క్రివాక్-3 క్లాస్ ఫ్రిగేట్‌కు చెందిన అప్‌గ్రేడ్ వర్షన్ ఐఎన్ఎస్ తుషిల్ . 1135.6 ప్రాజెక్టులో భాగంగా ఈ యుద్ధనౌకలను తయారు చేస్తున్నారు. ఇప్పటికే ఇలాంటి ఆరు నౌకలు సర్వీసులో ఉన్నాయి. మూడు తల్వార్ క్లాసు, మరో మూడు టెగ్ క్లాసు షిప్‌లు ఉన్నాయి. తల్వార్ క్లాసు నౌకలను సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని బాల్టిస్కీ షిప్‌యార్డులో, మిగితా మూడు కాలినిన్‌గ్రాడ్‌లోని యాంటర్ షిప్‌యార్డులో తయారు చేశారు. అయితే ఇదే సిరీస్‌కు చెందిన ఏడవ యుద్ధ నౌక ఐఎన్ఎస్ తులసి. ఈ యుద్ధ నౌక తయారీ కోసం 2016లో రోసోబోరన్ ఎక్స్‌పోర్ట్, ఇండియన్ నేవీ, భారత ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఐఎన్ఎస్ తుషిల్ 125 మీటర్ల పొడువు.. 3900 టన్నుల బరువు ఉంది. రష్యా, ఇండియన్ టెక్నాలజీతో దీన్ని తయారు చేశారు. కొత్త



డిజైన్‌తో ఆ నౌకకు స్టీల్త్ ఫీచర్లను ఇచ్చారు. భారత నేవీ స్పెషలిస్టులు, సెవిరినోయి డిజైన్ బ్యూరో నిపుణులు దీన్ని డిజైన్ చేశారు. 33 శాతం మేడిన్ ఇండియా పరికరాలను వాడారు. బ్రహ్మోస్ ఏరోస్పేస్ ప్రైవేట్ లిమిటెడ్, భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, కేల్ట్రన్, నోవా ఇంటిగ్రేటెడ్ సిస్టమ్స్ టాటా, ఎల్‌కోమ్ మెరైన్, జాన్సన్ కంట్రోల్ ఇండియా సంస్థలు పరికరాలను తయారు చేశాయి.

# ప్రభుత్వ స్థలంలో ఫంక్షన్ హాల్ నేలమట్టం

మొదటిపేజీ తరువాయి



నిర్మించినట్లు గుర్తించిన హైడ్రా అధికారులు జేసీబీ సహాయంతో ఫంక్షన్ హాల్ ప్రహరీ గోడతో పాటు ఫంక్షన్ హాల్‌ను నేలమట్టం చేశారు. సర్వే నంబర్ 14లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సైతం కబ్జా చేసి నిర్మాణం చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సర్వే నంబరు 14లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని సర్వే నంబరు 25లో ఉన్న ప్రైవేటు స్థలంగా చిత్రీకరించేందుకు ప్రయత్నించినట్లు తెలుస్తోంది.

# తెలంగాణ తల్లికి కొత్త రూపం..

మొదటిపేజీ తరువాయి
వర్ణాలను కలుపుకుపోవడం మాత్రమే కాదు, అధికార, ప్రతిపక్షాలనే తేడా లేకుండా అందరికీ ఆహ్వానం పలుకుతోంది కాంగ్రెస్ ప్రభుత్వం. అందులో భాగంగా మంత్రి పొన్నం ప్రభాకర్.. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ తదితరులను సైతం ఆహ్వానించేందుకు సిద్దమయ్యారు.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ ఏర్పాట్లను స్వయంగా పర్యవేక్షించారు సీఎం రేవంత్ రెడ్డి. పనులు ఎంత వరకూ జరుగుతున్నాయో ఆరా తీశారు. సచివాలయంలో భారీ ఫౌంటేన్ ను కూడా ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఫౌంటేన్ పనులు వేగంగా సాగుతున్నాయి. ఫౌంటేన్ కు చివరన తెలంగాణ తల్లి విగ్రహం ఏర్పాటు చేశారు. చూపరులను ఆహ్లాద పరిచేలాంటి వాతావరణం సైతం ఏర్పాటు చేస్తున్నారు. విగ్రహావిష్కరణతో పాటు, ప్రజాపాలనా విజయోత్సవాల ముగింపు వేడుకలు ఘనంగా నిర్వహించనుంది తెలంగాణ ప్రభుత్వం.ప్రభుత్వం విడుదల చేసిన తెలంగాణ తల్లి విగ్రహ నమూనాను చూస్తే.. ఆ తల్లి దర్శనం కలిగిన వెంటనే మదిలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాల ప్రాముఖ్యతతో, పోరాట పటిమ గుర్తుకు రావాల్సిందే. నిండైన రూపంలో దర్శనమిచ్చే తెలంగాణ తల్లి, ఆకుపచ్చ చీరలో శాంతి తత్వాన్ని చాటి చెబుతున్నారు. అంతేకాదు ఎడమ చేతిలో మొక్కజొన్న, వరి, జొన్న, సజ్జ కంకుల, కుడి చేతితో యావత్ తెలంగాణ ప్రజలకు అభయమిస్తున్నట్లు ఉన్న రూపం చూస్తే ముగ్ధులు కావాల్సిందే. అలాగే కొంగు చుట్టుకున్న తల్లి పోరాట పటిమను చాటిచెబుతూ.. శ్రామిక శక్తిని, మన సంస్కృతి సంప్రదాయాన్ని అద్దంపట్టేలా రూపం ఉండడం విశేషం.

# ములుగు ఎన్‌కౌంటర్‌పై కీలక ప్రకటన

మొదటిపేజీ తరువాయి
నిరసనగా ఈనెల 9వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిస్తున్నట్లు పేర్కొన్నారు. 14 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత ములుగు జిల్లా అడవుల్లో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. మావోయిస్టు పార్టీ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే పీఎల్‌జీఏ వారోత్సవాలకు ముందే ఆ పార్టీకి భారీ నష్టం సంభవించింది. ఏటూరునాగారం మండలం చల్పాక అడవుల్లో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో ఏకంగా ఏడుగురు మావోయిస్టులు హతమయ్యారు.. వీరిలో ఇద్దరు కీలక నేతలు ఉండగా మరో ఐదుగురు ద్వితీయ శ్రేణి మావోయిస్టులు ఉన్నారు. అయితే ఈ ఎన్‌కౌంటర్‌పై భిన్న ప్రచారం జరిగింది.. ఆహారంలో విషప్రయోగం చేసి పట్టుకొని, చిత్రహింసలు పెట్టి చంపారని మృతుల కుటుంబ సభ్యులు, బంధు మిత్రుల సంఘం కోర్టును ఆశ్రయించారు. ఎన్‌కౌంటర్‌పై రకరకాల ప్రచారం జరుగుతున్న సమయంలోనే మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్ పేరిట కీలక ప్రకటన వెలువడింది. నవంబర్ 30వ తేదీన దళం చల్పాక అడవులకు చేరుకున్నది నిజమే అని ప్రకటించిన మావోయిస్టు పార్టీ.. తమ దళానికి బోజనాలు సమకూర్చాలని చల్పాక గ్రామానికి చెందిన ఒక ఆదివాసిని కోరారని తెలిపారు. అతను పోలీసులకు అప్రోవర్‌గా మారి గ్రేహౌండ్స్ బలగాలు ఇచ్చిన విషాహారం తమ దళానికి అందించారని లేఖలో ప్రకటించారు. ఈ విషయం కలిపిన ఆహారం తిని దళం మొత్తం స్పృహ తప్పి పడిపోయారని ప్రకటించారు. గ్రేహౌండ్స్ బలగాలు వారిని పట్టుకొని చిత్రహింసలు పెట్టి తెల్లవారుజామున 4 గంటలకు కాల్చి చంపారని ప్రకటించారు. ఎన్‌కౌంటర్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామని ప్రకటించిన మావోయిస్టులు ఎన్‌కౌంటర్‌కు కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పార్టీ నేతలే బాధ్యత వహించాలని హెచ్చరికలు జారీ చేశారు. ఎన్‌కౌంటర్‌కు నిరసనగా ఈనెల 9వ తేదీన రాష్ట్ర బంద్‌కు పిలుపునిచ్చారు. విద్యాసంస్థలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు అంతా బంద్‌కు సహకరించి అమరులైన మావోయిస్టుల ఆత్మకు శాంతి చేకూరేలా చేయాలని లేఖలో కోరారు.

# డీజిల్ ఆటోలకు సిటీలోకి నో ఎంట్రీ!

మొదటిపేజీ తరువాయి
పేర్కొంది. రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల్లోని 51 గ్రామపంచాయతీలను ఇటీవల పురపాలికల్లో విలీనం చేశారు. పంచాయతీల విలీనాన్ని వ్యతిరేకిస్తూ పలు పిటిషన్లు దాఖలు కాగా ఇవాళ సీజే ధర్మాసనం తీర్పు వెలువరించింది. ఓఆర్ఆర్ పరిధి లోపల, ఓఆర్ఆర్‌ను అనుకొని ఉన్న 51 గ్రామపంచాయతీలను మున్సిపాలిటీల్లో విలీనం చేస్తూ సెప్టెంబర్ 3న ప్రభుత్వం ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. ఈ మేరకు గెజిట్ విడుదల చేసిన రాష్ట్ర సర్కారు శరవేగంగా హైదరాబాద్ అభివృద్ధి చెందుతుండటంతో పాలనా సౌలభ్యం కోసం ఆ నిర్ణయం తీసుకుంది. సర్పంచులు, పాలకవర్గం పదవి కాలం ముగియడం, ప్రత్యేక అధికారుల పాలనలో ఉండగానే 2019 పురపాలక చట్టానికి సవరణ చేస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చింది. రంగారెడ్డి జిల్లా పరిధిలో 12 గ్రామాలను 4 మున్సిపాలిటీల్లో కలపగా అత్యధికంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని 28 గ్రామాలను 7 మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. సంగారెడ్డి జిల్లా పరిధిలో 11 గ్రామాలను అక్కడి రెండు మున్సిపాలిటీల్లో విలీనం చేశారు. గ్రామ పంచాయతీల విలీనంతో ఔటర్ రింగు రోడ్డు పరిధి మొత్తం పూర్తి పట్టణ ప్రాంతంగా మారనుంది. రంగారెడ్డి జిల్లా పరిధిలోని పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో బాచారం, గౌరెల్లి, కుత్బుల్లాపూర్, తారామతిపేట శంషాబాద్ మున్సిపాలిటీలో బహదూర్‌గూడ, పెద్ద గోల్కొండ, చిన్నగోల్కొండ, హమీదుల్లా నగర్, రషీద్‌గూడ, ఘంసీమిగూడ విలీనం కాగా నార్సింగి పురపాలికలో మీర్జాగూడ గ్రామపంచాయతీ విలీనమైంది. తుక్కుగూడ మున్సిపాలిటీలో హర్షగూడను విలీనం చేస్తున్నట్లు సర్కారు ప్రకటించింది. మేడ్చల్ మున్సిపాలిటీలో పూడూరు, రాయిలాపూర్, దమ్మాయిగూడ మున్సిపాలిటీలో కీసర, యాద్గిరిపల్లి, అంకిరెడ్డిపల్లి, చీర్యాల, నర్సపల్లి, తిమ్మాయిపల్లి, నాగారం మున్సిపాలిటీలో బోగారం, గోదాముకుంట, కరీంగూడ, రాంపల్లి దాయార పంచాయతీలు పోచారం పురపాలికలో వెంకటాపూర్, ప్రతాపసింగారం, కొర్రెముల, కాచివాని సింగారం, చౌదరిగూడను విలీనం చేశారు. ఘట్?కేసర్? మున్సిపాలిటీల్లో అంకుషాపూర్, ఔషాపూర్, మాదారం, ఏదులాబాద్, ఘనాపూర్, మర్పల్లిగూడల విలీనం చేశారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో మునీరాబాద్, గౌడవెల్లి పంచాయతీలను విలీనం చేశారు. తూంకుంట మున్సిపాలిటీలో బొంరాసిపేట, శామీర్ పేట, బాబాగూడ పంచాయతీలు కలిసిపోయాయి. సంగారెడ్డి జిల్లా ఓఆర్ఆర్ పరిధిలోని తెల్లాపూర్ పురపాలికలో కర్దనూర్, ముత్తంగి, పోచారం, పాటీ, ఘన్‌పూర్ పంచాయతీలను కలిపారు. అమీన్‌పూర్ మున్సిపాలిటీలో ఐలాపూర్, ఐలాపూర్ తండా, పటేల్ గూడ, దాయర, కిష్టారెడ్డిపేట, సుల్తాన్ పూర్ పంచాయతీలను విలీనం చేశారు. ఔటర్ రింగురోడ్డు లోపల ఉన్న గ్రామాలన్నీ మున్సిపాలిటీల్లో కలవడంతో అవన్ని పట్టణ ప్రాంతాలుగా పరిగణించబడతాయి. వాటికి కావాల్సిన నిధులు, మౌలిక సదుపాయాల కల్పనను ఆయా పురపాలికలు సమకూర్చనున్నాయి.

# అటవీ ప్రాంతాల్లో హై అలర్ట్

మొదటిపేజీ తరువాయి
రహదారి రొట్టెంత వాగు సమీపంలో ఆజాద్ పేరుతో ఈ నెల 1న బ్యానర్లు వెలిశాయి. ఆపరేషన్ కగార్, బీజేపీ, ఆర్ఎస్ఎస్‌లకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలు నిర్మించి గెరిల్లా పోరాటం చేయాలని మావోయిస్టులు పిలుపునిచ్చారు. దీంతో ఆరోజు నుంచి భద్రతా బలగాలు, పోలీసులు అటవీ ప్రాంతాల్లోని గ్రామాల్లోకి వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్ జిల్లాలో ఒకేరోజు ఇద్దరు మాజీ సర్పంచులను హత్య చేశారు. మరోవైపు జీడిపల్లి బేస్ క్యాంప్‌పై మావోయిస్టుల మెరుపు దాడికి దిగారు. బీజాపూర్ భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య గత రాత్రి నుంచి భీకర ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. బీజాపూర్ జిల్లాలోని పమేడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో రెండు రోజుల క్రితం జీడిపల్లి-2 క్యాంపు భద్రతా బలగాలు కూంబింగ్‌ను ప్రారంభించాయి. బేస్ క్యాంప్ ఔటర్ కార్డన్‌లో భద్రతపై మోహరించిన సైనికులతో ఎన్‌కౌంటర్ కొనసాగుతోంది. మావోయిస్టుల నుంచి నిరంతర కాల్పులు కొనసాగుతున్నాయి. కాల్పులకు దీటుగా భద్రతా బలగాలు సమాధానం ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు. మరోవైపు ఈ నెల తొమ్మిదిన రాష్ట్రవ్యాప్తంగా బంద్?కు పిలుపునిచ్చినట్లు మావోయిస్టులు లేఖ విడుదల చేశారు. తెలంగాణ మావోయిస్టు రాష్ట్ర కమిటీ అధికార ప్రతినిధి జగన్ పేరుతో లేఖను విడుదల చేశారు. ఈ నెల 9న తెలంగాణ రాష్ట్ర కమిటీ రాష్ట్రవ్యాప్త బంద్?కు పిలు పునిచ్చినట్లు లేఖలో రాశారు. డిసెంబర్ 1న ములుగు జిల్లా ఏటూరునగరం మండలం చల్పక గ్రామ పంచాయతీ అడవుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ బంద్?కు పిలుపునిచ్చినట్లు తెలిపారు. నవంబర్ 31న ఒక అనుచరుడుని నమ్మి వెళ్లిన మావోయిస్టులకు అన్నంలో మత్తుమందు కలిపి హత్య చేశారని మావోయి స్టులు లేఖలో పేర్కొన్నారు. దాడులను ప్రజలు, ప్రజా స్వామికవాదులు, మేధావులు ఖండించాలని లేఖలో మావోయిస్టులు రాశారు. అయితే అటు భద్రతా బలగాలకు ఇటు మావోయిస్టులకు జరుగుతున్న ఈ భీకర ఎదురు కాల్పులు దాడుల్లో అమాయక గిరిజనులు ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం గ్రామాల్లో తనిఖీలు అటు మావోయిస్టుల నుంచి బెదిరింపుల నేపథ్యంలో ఏం చేయాలో తెలియక బిక్కుబిక్కుమంటూ ఆదివాసీలు కాలం గడపాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

# భారత సరిహద్దుల్లో బంగ్లాదేశ్ డ్రోన్స్

మొదటిపేజీ తరువాయి
పరిగణించబడుతుంది. టర్కియే డ్రోన్ చాలా శక్తివంతమైనది. ఇది దాడి చేయడమే కాకుండా, గూఢచర్యం చేయడంలో కూడా సహాయపడుతుంది. దీంతో ఇరు దేశాల మధ్య పరిస్థితులు వేగంగా మారుతున్నాయి.

ఈ డ్రోన్‌లను బంగ్లాదేశ్‌లో 67వ సైన్యం నిఘా కార్యకలాపాల కోసం వినియోగిస్తున్నారని చెబుతున్నారు. బంగ్లాదేశ్ రక్షణ అవసరాల కోసం మోహరింపు అని చెప్పినప్పటికీ, ఆధునాతన డ్రోన్‌లను సున్నితమైన ప్రాంతంలో ఉంచడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.

ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో రాజకీయ అస్థిరతను ఉపయోగించుకుని పలు ఉగ్రవాద గ్రూపులు, స్మగ్లింగ్ నెట్‌వర్క్‌లు భారత్‌లోకి చొరబడుతున్నాయని పలు నివేదికలు చెబుతున్నాయి. హసీనా బహిష్కరణ తరువాత, సరిహద్దు ప్రాంతాలలో భారతదేశ వ్యతిరేక అంశాలు కూడా పెరిగాయి. దీంతోపాటు రాజకీయ అస్థిరత నేపథ్యంలో భారత సరిహద్దుల దగ్గర అధునాతన %ఖాూం% విస్తరణ, అధిక నిఘా అవసరమని ఓ సీనియర్ ఇంటెలిజెన్స్ అధికారి పేర్కొన్నారు.

– భారత్ అప్రమత్తం..


బంగ్లాదేశ్‌లో అశాంతి నేపథ్యంలో భారత సాయుధ దళాలు ఇప్పటికే అప్రమత్తం అయ్యాయి. సరిహద్దుల్లో తాజా డ్రోన్ విస్తరణలను అధికారులు నిశితంగా పరిశీలిస్తున్నారు. దీంతో ఆ ప్రాంతాలలో కౌంటర్ డ్రోన్ కార్యకలాపాలను కూడా తీవ్రతరం చేశారు. ఈ క్రమంలో బంగ్లాదేశ్‌లో పరిస్థితిని తెలుసుకునేందుకు భారతదేశం గూఢచార భాగస్వామ్య యంత్రాంగాలను కూడా ఉపయోగిస్తోంది. అయితే ఇలాంటి దుందుడుకు చర్యలపై తాము అప్రమత్తం అయ్యామని భారత అధికారులు చెబుతున్నారు.

తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

## కారు బోల్తా బాలుని మృతి



తొలి అడుగు నంగునూరు : కారు అదుపుతప్పి రోడ్డు పక్కన బోల్తాపడడంతో కారులో ప్రయాణిస్తున్న బాలుడు మృతి చెందిన సంఘటన నంగునూరు మండలం బద్దిపడగ శివారులో జరిగింది. హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్ కు చెందిన శివరాత్రి రంజిత్ తో పాటు కారులో శివరాత్రి శివ చరణ్ 10 హుస్నాబాద్ నుండి సిద్దిపేట కు ఏపీ09 సీ ఎన్ 2303 నంబర్ గల ఎర్టిగా కారులో వస్తున్న క్రమంలో బద్దిపడగ శివారులో మూలమలుపు వద్ద కారు అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న పొలాలు లో బోల్తా పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న శివరాత్రి శివ చరణ్ 10 కి తీవ్ర గాయాలు అయ్యాయి. దీంతో 108కు ఫోన్ చేయడంతో అందుబాటులో ఉన్న హుస్నాబాద్ 108 అంబులెన్స్ లో టెక్నీషియన్ రాజు ప్రధమ చికిత్స నిర్వహించి సిద్దిపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా చికిత్స చేస్తున్న క్రమంలో శివ చరణ్ మృతి చెందినట్లు తెలిపారు. కారులో శివ చరణ్ తో పాటు బాబాయి రంజిత్ కారు నడుపుతూ ప్రయాణిస్తుండగా రంజిత్ కు గాయాలైనట్లు తెలిపారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన డీఈవో

తొలి అడుగు నంగునూరు : నంగునూరు మండలం లోని హుస్సేన్ నగర్, బీసీకాలనీ, ఘనపురం ప్రాథమిక పాఠశాలలు, కొండంరాజుపల్లి ప్రాథమికోన్నత పాఠశాలను శుక్రవారం జిల్లా విద్యా అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల బోధన తీరును తనిఖీ చేశారు. విద్యార్థులు చదవడం రాయడం వంటి అంశాలను నేరుగా పరిశీలించారు. ఘనపురం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయని అన్నారు, మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించి ఎటువంటి అవాంతరాలు లేకుండా చూడాలని ఆదేశించారు. తాజా కూరగాయలతో పౌష్టికాహార భోజనం పెట్టాలని అన్నారు.




పరిసరాలను పరిశుభ్రంగా ఉంచి రుచికరమైన వంటలు చేయాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో నంగునూరు ఉన్నత పాఠశాల సముదాయ (కాంప్లెక్స్) ప్రధానోపాధ్యాయులు గొట్టిపర్తి రామస్వామి గౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ ఆధ్య హాస్పటల్ నందు 8వ తేదీన ఉచిత మెగా వైద్య శిబిరం

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 6 : అనకాపల్లి జిల్లా పరవాడ ఎకోనా హెూటల్ ఎదురుగా ఉన్న ఉమామహేశ్వరి ఆశీస్సులతో శ్రీ ఆద్య సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఈనెల 8వ తేదీ ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఉచిత మెగా వైద్య శిబిరం ఏర్పాటు చేయుచున్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో వైద్యుల సూచనల మేరకు ఉచితంగా ఈసీజీలు, ఎక్స్ రే లు, స్కానింగ్, షుగరు మరియు కంటి పరీక్షలు చేయబడును అని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగపరుచుకోవాలని శ్రీ ఆద్య మల్టీస్పెషల్టి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ఎముకలు మరియు కీళ్ల వైద్య నిపుణులు బండారు బాలకృష్ణ ఒక ప్రకటన ద్వారా తెలియపరిచారు.



## వార్షిక తనిఖీల్లో భాగంగా పరవాడ సబ్ డివిజన్ కార్యాలయం ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్



తొలి అడుగు పరవాడ డిసెంబర్ 6 : తనిఖీల్లో భాగంగా పరవాడ సబ్ డివిజన్ కార్యాలయం ను సందర్శించిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఐపిఎస్ మహిళలు, చిన్నారులు, వృద్ధుల సమస్యలను సానుకూలంగా విని వాటిని సామరస్యంగా పరిష్కరించేలా అధికారులకు మార్గనిర్దేశం చేయాలన్నారు.ఫోక్సో కేసులు ,ఎస్సీ,ఎస్టీ కేసులు సమగ్ర దర్యాప్తు నిర్వహించాలని మరియు పరిశ్రములలో జరిగే ప్రమాదాల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని తెలిపారుసబ్ డివిజన్ పరిధిలో జరిగే తీవ్రమైన కేసుల ఆరా తీశారు. ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు ఇచ్చారు. పెండింగ్ కేసులలో విచారణ వేగం పెంచి, త్వరితగతిన కోర్టుకు నివేదించాలా అధికారులను అప్రమత్తం చేయాలన్నారు.ప్రజలను సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాల పట్ల అవగాహన సదస్సులు నిర్వహించాలన్నారు. బ్యాంకులు మరియు ఏటీఎం ల వద్ద, ముఖ్య కూడళ్ళ వద్ద సీసీ టీవీ కెమెరాలను ఏర్పాటు చేసేలా ప్రజలకు ఇతర వ్యాపార సంస్థలకు అవగాహన కల్పించాలన్నారు. నిఘాను ముమ్మరం చేయడంలో భాగంగా మహిళా సంరక్షణ కార్యదర్శుల వారి పరిధిలో గ్రామాల్లో జరిగే సమాచారం పై చర్యలు చేపట్టాలని, అలాగే స్కూల్స్ లో మహిళా చట్టాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తదితర విద్యార్థులకు అవగాహన కల్పించేలా సూచనలు ఇవ్వాలని తెలిపారు. సబ్ డివిజన్ కార్యాలయ ఉన్న రికార్డులను తనిఖీ చేసి, బ్యాడ్ క్యారెక్టర్ వ్యక్తులపై నిఘా కొనసాగించాలని తెలిపారు. గంజాయి అక్రమ రవాణా నియంత్రణకు మరియు రవాణా జరిగే మార్గాలలో ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించేలా అధికారులను అప్రమత్తం చేయాలని తెలిపారు.రోడ్డు ప్రమాదాల నివారించేందుకు ఎన్ఫోర్స్మెంట్ కేసులు నమోదు చేయాలని, రోడ్డు భద్రతా నియమాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు సబ్ డివిజన్ పరిధిలో విస్తృతం చేయాలన్నారు జిల్లా ఎస్పీ వార్షిక తనిఖీలు నిర్వహించిన సమయంలో పరవాడ సబ్ డివిజన్ డిఎస్పీ కె.వి. సత్యనారాయణ మరియు సిబ్బంది హాజరు గా ఉన్నారు.

## అంబేద్కర్ కు ఘన నివాళి

### – ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

తొలి అడుగు పరవాడ డిసెంబర్ 6 : ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అని పెందుర్తి మాజీ ఎమ్మెల్యే అదీప్ రాజ్ పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పెందుర్తి మండలం రాంపురం అదీప్ రాజ్ క్యాంప్ కార్యాలయం నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. భారతదేశంలో ప్రతి ఒక్కరు స్వేచ్ఛాయుత వాతావరణంలో జీవిస్తున్నారు అంటే మరియు బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ లందరూ వాళ్లకు రావాల్సిన హక్కులు పొందుతున్నారు అంటే అది అంబేద్కర్ పుణ్యమేనన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో పెందుర్తి జడ్పిటిసి ఉప్పులి దేవి కనకరాజు, సబ్బవరం ఎంపీపీ బోకం సూర్య కుమారి రామనాయుడు, మేంటి మహేష్, దాసరి సత్తిబాబు, పెందుర్తి మండలం వైస్ ఎంపీపీ చిరికి దేవుడు, అనకాపల్లి సోషల్ మీడియా కన్వీనర్ చందు యాదవ్, అంతకాపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణమూర్తి, మల్లు నాయుడుపాలెం సర్పంచ్ బోన్ నాయుడు, రొంగల శంకర్, 96వ వార్డ్ మహిళా అధ్యక్షురాలు వేణు, ఐడి దేముడు, సబ్బవరం ఎక్స్ సర్పంచ్ ధనవ రెడ్డి శ్రీను, రాంబాబు పాల్గొన్నారు.



తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక
జనరల్ న్యూస్
శనివారం
07 - 12 - 2024


## భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా నివాళులు



తొలి అడుగు, చిన్న కోడూరు, డిసెంబర్ 06 : చిన్నకోడూరు మండల కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి కడారు కనకయ్య ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా కన్వీనర్ అధ్యక్షుడు గుడుముల సత్తయ్య జిల్లా కో కన్వీనర్ కటికము రవి గ్రామ శాఖ అధ్యక్షుడు పిట్ల కృష్ణ, ఆరుట్ల బాలయ్య , హనుమంతు, లక్ష్మణ్ యాదగిరి, మల్లేశం ,ప్రశాంతు తదితరులు కుల పెద్దలు పాల్గొన్నారు.

## పుల్లూరు అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన గ్రామ యువకులు



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : పుల్లూరు గ్రామంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమానికి పుల్లూరు ఎపీజీబీవీ బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గుడిసె విజయ్ గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ స్వేచ్ఛ సమానత్వం మహిళల హక్కులు లక్ష్యంగా భారత రాజ్యాంగాన్ని బిఆర్ అంబేద్కర్ గారు రాసారని సందర్భంగా ఆయన తెలిపారు. రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులు శ్రమించి తన పిల్లలను కోల్పోయి భారతదేశానికి ప్రపంచంలోని అతిపెద్ద లిఖితపూర్వక రాజ్యాంగాన్ని అందించారని ఈ సందర్భంగా విజయ్ తెలిపారు. కుల వివక్షత అంటరానితనం అనే వాటి పైన పోరాడుతూ ఈ దేశంలో అందరికీ సమానత్వాన్ని అందించాలని అంబేద్కర్ తెలిపారని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ యువకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. పుల్లూరు ఉమేశ్, కిరణ్, స్వామి శ్రీనివాస్, యాదగిరి, చంద్రం, కనకయ్య అంబేద్కర్ యూత్ సభ్యులు గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## పేద, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ - రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



తొలి అడుగు, డిసెంబర్ 06, పాల్వంచ : సమాజంలో పేద, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అంటరాని తనంపై అలుపెరగని పోరాటం చేసిన వ్యక్తి అనీ, రాజ నీతిజ్ఞుడు, న్యాయకోవిదుడు, ఆర్థిక వేత్త అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ ఆశయాలకనుగుణంగా సమాజంలోని ప్రతి ఒక్కరూ బలహీన వర్గాల అభివృద్ధి కోసం శ్రమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు యర్రంశెట్టి ముత్తయ్య, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, నూతనంగా ఎన్నికైన యూత్ కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, బండి నాగరాజు, అఖిల భారత %బాజ/రా% హక్కుల పరిరక్షణ సంఘం నాయకులు కాల్వ దేవదాస్, కాల్వ ప్రకాష్ రావు, కొత్తపల్లి సోమయ్య, ముళ్ళపూడి రాజేంద్ర కుమార్, దాసరి నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు కందుకూరి రాము, చింతా నాగరాజు, %బాఖ%. చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, %బాఖ%. బాషా, మాలోత్ కోటి నాయక్, జమాల్ సైదులు, మిరియాల వెంకటేశ్వర్లు,, ఎలకా రామస్వామి, కొత్తపల్లి శ్రీను, కొలపూడి ప్రవీణ్, సందీప్, వంగలపూడి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి జూపల్లి కృష్ణారావు సమక్షంలో కాంగ్రెస్ కండువా కప్పుకున్న కండే సాయి



తొలి అడుగు, ఆమనగల్ డిసెంబర్ 06: రంగారెడ్డి జిల్లా అమంగల్ మండలంలో ఈరోజు జరిగినటువంటి ఆమనగల్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకారోత్సవంలో రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు వంశీచందర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమక్షంలో ఈ మధ్యకాలంలో బిజెపి పార్టీకి మరియు రంగారెడ్డి జిల్లా బీజేవై ఎం ఉపాధ్యక్ష పదవికి రాజీనామా చేసిన కండే సాయి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్నటువంటి ప్రజాపాలన నచ్చి పెద్దల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినాడు ఈ సందర్భంగా కండే సాయి మాట్లాడుతూ పార్టీ కార్యక్రమాలు ఏది చేసినా అన్నివేళలా అందుబాటులో ఉంటానని పార్టీ ఆదేశించిన ప్రతి విషయంలో పాల్గొంటారని ప్రకటించారు.

## తెలంగాణలో దృతరాష్ట్ర దుర్యోధన పాలన సాగుతుంది!



తొలి అడుగు, చిన్నకోడూర్, డిసెంబర్ 06 : తెలంగాణ రాష్ట్రాన్ని నిర్బంధపు దోమలకాండతో దృతరాష్ట్ర దుర్యోధన పాలనగా రేవంత్ రెడ్డి మార్చాడని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కాముని శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నాడు చిన్నకోడూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, పిఎసిఎసి చెర్మాన్ ములకల కనకరాజు, వైస్ యంపిపి కీసరి పాపయ్యలతో కలసి కాముని శ్రీనివాస్ ప్రెస్ నోట్ విడుదల చేసి మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి దుర్మార్గపు పాలన నసాగిస్తున్నాడని ముఖ్యమంత్రి అయిననాటి నుండి అక్రమ అరెస్టులు నిర్బంధపు కాండ కొనసాగిస్తున్నాడని ప్రజల శ్రేయస్సును గాలికి వదిలి కేవలం ప్రతిపక్షమైన బిఆర్ఎస్ పార్టీ పైన ఆ పార్టీ అధినాయకుల పైన ముఖ్యంగా హరీష్ రావు పైన కక్ష సాధింపు చర్యలు చేస్తున్నాడని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈనాడు తెలంగాణ ప్రజలు రేవంత్ రెడ్డికి ఓట్లు వేసి మోసపోయామని కాంగ్రెస్ ముసుగులో ఉన్న తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని గ్రహించలేకపోయామని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని వారు అన్నారు. తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల గొంతుక హరీష్ రావును రెండు రోజుల నుండి అక్రమంగా నిర్బంధిస్తున్నారని నిన్న అక్రమా అరెస్ట్ నేడు హౌస్ అరెస్ట్ చేస్తూ గొంతు నొక్కలని చూస్తున్నాడని ఇది సరైనది కాదని రేవంత్ రెడ్డి పంత మార్చుకొని ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని గురుకుల విద్యార్థుల పైన దృష్టి పెట్టి పౌష్టిక ఆహారం అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాముని శ్రీనివాస్, జంగిటి శ్రీనివాస్ ముదిరాజ్, ములకల కనకరాజు, కీసరి పాపయ్యలు ఉన్నారు.

## అమంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె పాండురంగయ్యకు ఘన సన్మానం :

తొలి అడుగు, అమనగల్, డిసెంబర్ 06 : అమనగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్గా ఎన్నుకోబడిన కండే పాండురంగయ్యను అమంగల్ కిరాణా షాప్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఘనంగా సన్మానం చేసినారు ఈ కార్యక్రమంలో కిరాణ షాప్స్ యజమానులు వీర బొమ్మ రామ్మోహన్ పున్న శీను మేడిశెట్టి శ్రీధర్ సురేష్ కిషోర్ రాముడు క్రాంతి సతీష్ కర్నాటి కృష్ణయ్య తిరుమలేష్ జగన్ అమరేష్ తదితరులు పాల్గొన్నారు.



శనివారం
07 - 12 - 2024
తొలిఅడుగు
తెలుగు దిన పత్రిక

# సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగురవేయడమే నా లక్ష్యం

**– యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాదుల పవన్ కుమార్**





తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో సిద్దిపేట యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ గా ఎన్నికైన సాదుల పవన్ కుమార్ ను జిల్లా పార్టీ క్యాంపు కార్యాలయంలో సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి పూజల హరి కృష్ణ సన్మానించారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలలో గెలిచినా నాయకులకు అభినందించారు. ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సాదుల పవన్ కుమార్ మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో యువత పాత్ర కీలకమని, కాంగ్రెస్ పార్టీలో యువత ప్రాధాన్యత ఇవ్వాలని, పార్టీ పటిష్టం చేయాలనీ గౌరవనీయులు రాజీవ్ గాంధీ భావిస్తున్నారని తెలిపారు. యువజన కాంగ్రెస్ ఎన్నికలు నిర్వహించడం, ప్రతి విషయంలో పారదర్శకంగా వ్యవహరించడతో యువత కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తోందన్నారు. ఎన్నికల సమయంలో రేవంత్ అన్న ఇచ్చిన మాట ప్రకారం నిరుద్యోగులు, యువతకు ఉపాధి మార్గాలు కల్పిస్తున్నారని, జాబ్ క్యాలెండర్ ప్రకారం నోటిఫికేషన్లు విడుదల చేస్తూ.. షెడ్యూల్ ప్రకారం నియామకాలను చేపడుతున్న ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందని పవన్ కుమార్ అన్నారు. నాయకులకే కాకుండా కార్యకర్తలకు కూడా ప్రాధాన్యత ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేయడం గౌరవంగా ఉందనీ, స్థానిక నాయకులు కూడా తనకు మద్దతుగా నిలుస్తున్నారని తెలిపారు. అంతకు ముందుకు సిద్దిపేట యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పని చేశాననీ, పార్టీ బలోపేతం కోసం తన వంతు కృషి చేస్తానని, వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే తన లక్ష్యమని పవన్ కుమార్ తెలిపారు. తన గెలుపునకు సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు.

# కడ్తల్ లో అంబేద్కర్ వర్ధంతి



తొలి అడుగు, డిసెంబర్ 6 కల్వకుర్తి : కడ్తాల్ మండల పరిధిలోని దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా.ఆ మహనీయునికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు పోతుగంటి అశోక్ పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోస్ రవి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ యూత్ కాంగ్రెస్ తాలూకా వైస్ ప్రెసిడెంట్ ఇమ్రాన్ బాబా తాలూకా జనరల్ సెక్రెటరీ తుమ్మలూరు పురుషోత్తం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు లక్పతి నాయక్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ముత్తి కృష్ణ మాజీ కోఆప్షన్ సభ్యుడు జాంగిర్ బాబా మాజీ వార్డ్ మెంబర్ మంకీ శీను దాసు సత్యం ఎర్రోళ్ల శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పేదింటి వివాహానికి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పట్టుచీరతో పాటు 21000 వేల ఆర్థిక సాయం



తొలిఅడుగు, డిసెంబర్ 6 కల్వకుర్తి : పేదల పెనిధి రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ పేదింటి ఆడపడుచు వివాహానికి జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ కొండంత భరోసానిస్తోంది. మండలంలోని రావిచెడు గ్రామపంచాయతీ పరిధిలోని మద్దెలకుంట తండాకు చెందిన కాట్రావత్ దేవిదాస్య దంపతుల కుమార్తె శోభ వివాహానికి ట్రస్ట్ పట్టుచీరతోపాటు 21 వేల రూపాయల ఆర్థిక సాయం అందించింది. ఈ సహాయాన్ని స్వయంగా ట్రస్ట్ చైర్మన్ జర్పుల దశరథ్ నాయక్ చేతుల మీదుగా అందించారు. అనంతరం నూతన వధూవరులను ఆశీర్వదించి వివాహది శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ఉపసర్పంచ్ శారద పాండు 11000 వేల రూపాయలు అందించారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గోపాల్ వసంత మాజీ సర్పంచ్ లక్ష్మీ కస్నా నాయకులు బాలకృష్ణ పవన్ కుమార్ మల్లేష్ టిక్ లాల్ రమేష్ సాయి తిరుపతి వినోద్ జగన్ హరియ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్లో ఘనంగా అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు

**– మాజీ జడ్పీటిసి దశరథ్ నాయక్**



తొలిఅడుగు, డిసెంబర్ 6 కల్వకుర్తి : కడ్తాల్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, కడ్తాల్ మాజీ జెడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్ తోపాటు పలువురు బిఆర్ఎస్ నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలేసి నీవాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ అందరివాడని కొంతమంది అంబేద్కర్ ని కొందరివాడిగా చిత్రీకరించడం సరి కాదని తెలిపారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగాన్ని రాయకపోయి ఉంటే నిమ్న జాతి వర్గాలకు గుర్తింపు ఉండేది కాదని సూచించారు. కంఠంలో ప్రాణం ఉన్నంతవరకు అంబేద్కర్ ఆశయాలను కొనసాగిస్తామని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్ సర్పంచ్ తులసి రామ్ నాయక్ శ్వేతా భూనాథ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ డైరెక్టర్ సేవ్య నాయక్ నాయకులు మంగళపల్లి నరసింహ రామచంద్రయ్య పాండు రాములు నాయక్ అంజి కృష్ణ మహే సురేష్ శ్రీను మహేష్ మల్లే శ్రీకాంత్ జగన్ సురేష్ భీమన్ జె డి ఎన్ వ్యవస్థాపక అధ్యక్షులు రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులకు భయపడేది లేదు



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : శుక్రవారం బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళు లర్పించకుండా నయవంచన పాలన చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ అవినీతి అక్రమాలపై గొంతు తున్న ప్రతిపక్షాల పార్టీల ఎమ్మెల్యేల పైన కేసులు పెట్టి అణచివేసే కుట్ర చేస్తున్న ప్రజా క్షేత్రంలో కాంగ్రెస్ వైఫల్యాలపై గొంతు ఎత్తునే వుంటాము మీ కేసులకు గృహనిర్బంధాలకు ఏనాడైనా కూడా భయపడే ప్రసక్తే లేదు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను మిమ్మల్ని ప్రశ్నిస్తూనే ఉంటాము బీఆర్ఎస్ పార్టీ నాయకులు బెదురు తిరుపతి, అనగోని పరశురామ్ గౌడ్, శనిగరం బాబు, బెదురు మల్లేశం, ఎండిగపూర్, పరశు రాములు, అనిల్, చింటూ పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో గెలుపొందిన నాయకులకు ఘన సన్మానం :

**– ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోతుగంటి అశోక్ :**

తొలిఅడుగు, డిసెంబర్ 6 కల్వకుర్తి : కడ్తాల్ మండల కేంద్రంలో నూతనంగా గెలుపొందిన నాయకులను సన్మానించడం జరిగింది. గత ఆగస్టు నెలలో ఇండియన్ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో తెలంగాణలో నిర్వహించిన యూత్ కాంగ్రెస్ ఆన్ లైన్ ఓటింగ్ ఎన్నికలలో భాగంగా కడ్తాల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్ మరియు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు సిద్ది గారి దాసు ఆద్వర్యంలో నూతనంగా ఎన్నికైన ఓపెన్ క్యాటగిరిలో అత్యధిక మెజారిటీతో గెలుపొందిన రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి క్యామ రాజేష్ మరియు కడ్తాల్ మండల అధ్యక్షులు బోసు రవి కల్వకుర్తి అసెంబ్లీ ఉపాధ్యక్షులు షాబుద్దీన్, మరియు ఇమ్రాన్ బాబా, అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం గార్లను మండల పార్టీ కార్యాలయంలో ఘనంగా సన్మానించడం జరిగింది. సందర్భంగా పార్టీ కోసం, పార్టీ బలోపేతం కోసం యువతీ యువకుల సమస్యలపై కృషి చేయాలని కోరారు. అలాగే ప్రభుత్వ పరంగా కూడా అన్ని వర్గాల ప్రజా సమస్యల పరిష్కారానికి తమవంతుగా కృషి చేయాలని, రాబోయే పంచాయితీ ఎన్నికల గెలుపు కూడా సన్నద్ధం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భాను కిరణ్, ఎర్రోళ్ల శ్రీకాంత్, కర్రోల రమేష్, ఒగ్గు మహేష్ మరియు తదితరులు ఉన్నారు.



## ఘనంగా పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవం




తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : అక్బర్ పేట భూంపల్లి మండలంలోని బేగంపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన పెద్దమ్మ దేవాలయంలో పెద్దమ్మ పెద్దిరాజుల కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, తాజా మాజీ సర్పంచ్ పోతారం అనసూయ ప్రతాప్, ఫిషర్ మెన్ మండల అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బాల్తే వెంకటేశం, పద్మారెడ్డి, ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, ముదిరాజ్ సంఘం నాయకులు పంజా రవి, పంజా మహేందర్, పంజా బాబు, పాతూరి భూపాల్ రెడ్డి, షేర్ పల్లి స్వామి,ఉత్తమ్ నరేష్, కూతురి చందు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ముదిరాజ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నూతన గృహప్రవేశానికి హాజరైన దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ చెరుకు శ్రీనివాస్ రెడ్డి.



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : పెద్ద మాసన్ పల్లి గ్రామానికి చెందిన పన్యల వెంకటేశ్వర్ రెడ్డి నూతన గృహప్రవేశ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి



తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : అక్బర్ పేట-భూంపల్లి మండలంలోని బేగంపేట కాంగ్రెస్ పార్టీ నాయకులు కడవెరుగు రమేష్-లక్ష్మి ల కూతురు మనీషా-రాజేందర్ ల వివాహానికి శ్రీ రామలింగేశ్వర ఫంక్షన్ హాల్ (నగరం)హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి మరియు వారితోపాటు దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, బేగంపేట తాజా మాజీ సర్పంచ్ అనసూయ ప్రతాప్,కాంగ్రెస్ పార్టీ నాయకులు కడవెరుగు రవీందర్, కడవెరుగు స్వామి,బాల్తే వెంకటేశం, పద్మా రెడ్డి, పాతూరి భూపాల్ రెడ్డి, ఎల్లన్న గారి సురేందర్,షేర్ పల్లి స్వామి, ఉత్తమ్ నరేష్, వేల్పుల యాదగిరి ముదిరాజ్, కూతురి చందు, పర్స నర్సింలు, ఎర్రోళ్ల బాలనర్స్, గంగారం తదితరులు పాల్గొన్నారు.

## వంశీచందర్ రెడ్డిని కలిసిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్



తొలి అడుగు న్యూస్ అమనగల్ మండల్ డిసెంబర్ 6: అమనగల్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ప్రత్యేక ఆహ్వానితులు కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే శ్రీ. చల్లా వంశీ చంద్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి వారి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది.

## అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యాన్ని నడపలేరు: బిఆర్ఎస్ ప్రెసిడెంట్ పత్యానాయక్



తొల్లి అడుగు, అమనగల్ డిసెంబర్ 6: అక్రమ అరెస్టులు చేస్తూ ప్రజాస్వామ్యం నడపలేరని పత్య నాయక్ చెప్పడం జరిగింది దళిత బంధు అడిగితే అరెస్టులు బీసీ బందు ఆడితే అరెస్టు కళ్యాణ లక్ష్మికి తులం బంగారం రైతు బంధు అంటే అరెస్టులు రుణమాఫీ అంటే అరెస్టులు ఇదెక్కడి న్యాయం ఇదెక్కడి ప్రజాస్వామ్యం కాంగ్రెస్ ప్రభుత్వం ఏ కదా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అడుగుతున్నాము మేము కొత్తగా ఏం అడగడం లేదు కదా గతంలో కేసీఆర్ ఇచ్చిన పథకాలను కొనసాగించమంటున్నము అడుగడుగున అరెస్టు చేసి ఎన్ని రోజులు ప్రభుత్వాన్ని పాలిస్తారు రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి ప్రజల్లోనే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని పత్య నాయక్ చెప్పడం జరిగింది ఈరోజు ఆమనగల్లు లో ఉదయం 6 గంటల నుండి టిఆర్ఎస్ నాయకులని గృహ నిర్బంధం చేసి ఎక్కడికక్కడ అరెస్టు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చుక్క నిరంజన్ గౌడ్ మాజీ ఎంపీటీసీ దొనాధుల కుమార్ మాజీ సర్పంచ్ సోనా శీను నాయ సీనియర్ నాయకులు ఖలీల్ గుత్తి బాలస్వామి ఏఎంసీ మాజీ డైరెక్టర్ రమేష్ నాయక్ సుభాష్ వడ్డేమోని శివకుమార్ వడ్డే గణేష్ వెంకటేష్ యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## బంగారం కడ్డీలపై హాల్‌మార్కింగ్!

న్యూఢిల్లీ,తొలి అడుగు, : బంగారం కడ్డీలపై కూడా హాల్‌మార్కింగ్ తప్పనిసరి చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తున్నట్లు వినియోగదారుల వ్యవహారాల కార్యదర్శి నిధి ఖరే తెలిపారు. భారత పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) ఏర్పాటు చేసిన రత్నాలు-ఆభరణాల సమావేశంలో ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. బంగారు ఆభరణాలపై 2021 నుంచి హాల్‌మార్కింగ్ తప్పనిసరిగా అమలు చేస్తున్న విషయం తెలిసిందే. వినియోగదారుల ప్రయోజనాలు కాపాడటానికి, ముఖ్యంగా కొనుగోలుదారులకు నాణ్యమైనవి అందించాలనే ఉద్దేశంతో ఈ హాల్‌మార్క్‌ను తప్పనిసరి చేస్తున్నట్లు చెప్పారు. దేశ ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జెమ్స్ అండ్ జ్యూవెల్లరీ రంగం లక్షలాది మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్ల క్రితం అమలులోకి వచ్చిన హాల్‌మార్కింగ్ విధానంతో 40 కోట్లకు పైగా బంగారు ఆభరణాలు హాల్‌మార్కింగ్ వేసుకున్నట్లు తెలిపారు. 2023లో 44 బిలియన్ డాలర్లుగా ఉన్న దేశీయ బంగారు, ఆభరణాల మార్కెట్ 2030 నాటికి 134 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందన్న విశ్వాసాన్ని ఆమె వ్యక్తంచేశారు. ప్రపంచంలో రెండో అతిపెద్ద బంగారం ఎగుమతి కలిగిన భారత్..మొత్తం ఎగుమతుల్లో వీటి వాటా 3.5 శాతంగా ఉన్నదన్నారు. ఇప్పటి వరకు 1.95 లక్షల రిజిస్ట్రర్డ్ జ్యూవెల్లర్లు హాల్‌మార్కింగ్ ఆభరణాలను విక్రయిస్తున్నారు.


## ఈ నెల 11 వరకు ఓపెన్ పది,ఇంటర్ ప్రత్యేక అడ్మిషన్లు



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 06సార్వత్రిక పాఠశాలలో(ఓపెన్ స్కూల్) లో 2024-25 విద్యా సంవత్సరానికి ఈ నెల 11 వరకు ప్రత్యేక ప్రవేశాలకు అవకాశం ఉందని జిల్లా విద్యాశాఖ అధికారి ఎల్లంకి శ్రీనివాస్ రెడ్డి, సార్వత్రిక విద్యాపీఠం ఉమ్మడి మెదక్ జిల్లా సమన్వయకర్త వెంకటస్వామి తెలిపారు. శుక్రవారం నంగునూరు ఉన్నత పాఠశాలలో సార్వత్రిక పాఠశాల (ఓపెన్ స్కూల్) గోడ పత్రికను ఆవిష్కరించి కర పత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వివిధ కారణాలతో మధ్యలో చదువు మానేసిన వారికి సార్వత్రిక పాఠశాల(ఓపెన్ స్కూల్) మంచి అవకాశం అని చెప్పారు. ఆసక్తి గలవారు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సార్వత్రిక పాఠశాలలో అందించే పదవ తరగతి, ఇంటర్ కోర్సులు రెగ్యులర్ కోర్సులకు సమానమని అన్నారు. రెగ్యులర్ పాఠశాలల్లో అందించే పదవ తరగతి, ఇంటర్ కోర్సులకు సమానంగా ఓపెన్ పది, ఓపెన్ ఇంటర్ కోర్సులతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు ఉంటాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా ధికారి తగిరెడ్డి దేశి రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గొట్టిపర్తి రామస్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# దీని కోసమేనా శ్రీలీల వెయిటింగ్.! హై స్పీడ్ లో బ్యూటీ.


తొలిఅడుగు, సినిమా :ఎన్నాళ్ళో వేచిన ఉదయం.. అనే పాట గుర్తుంది కదా..! హా.. గుర్తుంది గానీ ఈ పాట ఇప్పుడు మాకెందుకు చెప్తున్నారో అది చెప్పండి ముందు అనుకుంటున్నారు కదా..? అక్కడికే వస్తున్నాం.. ఈ పాట ఇప్పుడు ఓ హీరోయిన్‌కు బాగా అంటే బాగా సూట్ అయ్యేలా కనిపిస్తుంది. ఇంతకీ ఎవరా హీరోయిన్..? ఆ ఉదయం కోసం ఆమె ఎందుకు వెయిట్ చేస్తుందో.. ఇండస్ట్రీకి ఎలా వచ్చాం అనేది కాదు.. వచ్చాక వచ్చిన ఇమేజ్‌ను ఎలా నిలబెట్టుకుంటున్నాం అనేది ఇక్కడ మ్యాటర్. అక్కడ తడబడితే క్రేజ్ ఉన్నా.. కెరీర్ ఖతమ్ అవుతుంది. ఈ విషయంలో చాలా జాగ్రత్తగా ఉంటున్నారు శ్రీలీల. 2023లో హై స్పీడ్ చూపించిన ఈ బ్యూటీ.. ఈ ఏడాది జోరు కాస్త తగ్గించారు. కానీ లేటెస్ట్‌గా మళ్లీ స్పీడ్ పెంచేసారు ఈ బ్యూటీ. శ్రీలీల మళ్లీ ఫామ్‌లోకి వచ్చినట్లే కనిపిస్తుంది సీన్ చూస్తుంటే..! గుంటూరు కారం తర్వాత అనుకోకుండానే లాంగ్ బ్రేక్ తీసుకున్నారు ఈ బ్యూటీ. మధ్యలో చదువుల కోసమని ఏ సినిమాకు సైన్ చేయలేదు. ప్రస్తుతం రవితేజతో చేస్తున్న మాస్ జాతర మాత్రమే సెట్స్‌పై ఉంది. దీంతో పాటు నితిన్ రాబిన్ హుడ్ కూడా పూర్తి చేసారు శ్రీలీల. 2024ను గుంటూరు కారంతో స్ట్రాంగ్‌గా మొదలు పెట్టారు శ్రీలీల. సినిమా ఫలితంతో సంబంధం లేకుండా అందులో ఆమె కారెక్టర్ పేలింది. ఎంత బలంగా మొదలుపెట్టారో.. 2024ను అంతే బలంగా ముగిస్తున్నారు కూడా. పుష్ప 2లో కిసిక్ పాటతో దేశాన్ని ఊపేసిన ఈ బ్యూటీ.. డిసెంబర్ 20న రాబిన్ హుడ్‌తో వస్తున్నారు. 2025లో రవితేజ, పవన్ కళ్యాణ్ సినిమాలు రానున్నాయి. వీటితో ఈమె ఫామ్‌లోకి వచ్చినట్లే.




తొలిఅడుగు, సినిమా :అల్లు అర్జున్ -సుకుమార్ కాంపౌండ్ నుంచి వచ్చిన మోస్ట్ ఎవెయిటెడ్ ప్రాంఛైజీ ప్రాజెక్ట్ పుష్ప 2 ది రూల్ . ఈ పాన్ ఇండియా సినిమా తెలుగు, తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో గ్రాండ్‌గా విడుదలై రికార్డుల వేట మొదలుపెట్టింది. పుష్ప 2 ది రూల్ రిలీజైన అన్ని సెంటర్లలో దాదాపు హౌస్‌ఫుల్ షోలతో విజయవంతంగా స్క్రీనింగ్ అవుతోంది. ఇప్పటికే ఓపెనింగ్ డేన నైజాం ఏరియాలో ఈ చిత్రం రూ.30 కోట్లు షేర్ రాబట్టి.. ఆర్‌ఆర్‌ఆర్ (రూ.23.38 కోట్లు)పై ఉన్న రికార్డును అధిగమించినట్టు వార్తలు వచ్చాయి. తాజాగా మరో అరుదైన ఫీట్‌ను ఖాతాలో వేసుకుందని బీటౌన్ సర్కిల్ కథనం. జవాన్ ఫస్ట్ డే రూ.65 కోట్లు వసూళ్లు రాబట్టగా.. పుష్ప 2 రూ.67 కోట్లతో రికార్డ్‌ను బీట్ చేసి టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తోంది. ఈ లెక్కన పుష్ప 2 బాక్సాఫీస్ రికార్డుల మోత ఖాయమని పుష్పరాజ్ చెప్పకనే చెబుతున్నాడు. మైత్రీ మూవీ మేకర్స్ భారీ బడ్జెట్‌తో తెరకెక్కించిన సీక్వెల్‌లో ఫహద్ ఫాసిల్, జగదీష్ ప్రతాప్ బండారి, జగపతిబాబు, ప్రకాశ్ రాజ్, సునీల్, అనసూయ భరద్వాజ్, రావు రమేశ్, ధనంజయ, షణ్ముఖ్, అజయ్, శ్రీతేజ్ ఇతర కీలక పాత్రల్లో నటించారు.


# షారుక్ ఖాన్ జవాన్ రికార్డ్ బద్దలు..!




# ఆసక్తి రేకెత్తిస్తోన్న రాపో 22 ఫస్ట్ లుక్

తొలిఅడుగు, సినిమా : డబుల్ ఇస్మార్ట్ డిజాస్టర్ తర్వాత సినిమాల ఎంపికలో రూటు మార్చేశాడు రామ్ పోతినేని . ఈ సారి ఎలాగైనా హిట్టు కొట్టాలని చూస్తున్న రామ్ కంప్లీట్ కొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి ఫేం పీ మహేశ్ బాబు దర్శకత్వంలో రామ్ నటిస్తోన్న తాజా చిత్రం రాపో 22 . మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ సినిమా ఇటీవలే పూజాకార్యక్రమాలతో గ్రాండ్‌గా లాంఛ్ అయింది. మీకు సుపరిచితుడు.. మీలో ఒకడిని పరిచయం చేస్తామని మేకర్స్ చెప్పారని తెలిసిందే. తాజాగా అందరిలో ఒకడు రామ్ పాత్రను పరిచయం చేశారు. చేతిలో నోట్‌బుక్ పట్టుకుని కాలుతో సైకిల్ స్టాండ్ వేస్తున్న రామ్ లుక్ నెట్టింట ట్రెండింగ్ అవుతోంది. ఇంతకీ రామ్ ఈ చిత్రంలో స్టూడెంట్‌గా కనిపించబోతున్నాడా..? లేదంటే టీచర్‌గా మారి పాఠాలు చెప్పబోతున్నాడా.. ? అనేది తెలియాలంటే మరికొన్ని రోజులు వెయిట్ చేయాల్సిందే. ఈ మూవీలో మిస్టర్ బచ్చన్ ఫేం భాగ్య శ్రీ బోర్సే ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ తెరకెక్కిస్తోన్న ఈ చిత్రానికి కోలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ల ద్వయం వివేక్-మెర్విన్ సంగీతం అందిస్తున్నారు. మేరిక్రిస్మస్, మలైకొట్టై వాలిబన్ ఫేం సినిమాటోగ్రఫర్ మధు నీలకందన్ ఈ సినిమాకు పని చేస్తుండటంతో అంచనాలు భారీగానే ఉన్నాయి. నేషనల్ అవార్డు విన్నింగ్ టెక్నీషియన్ అక్కినేని శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా వర్క్ చేస్తున్నాడు.




# ఓటీటీలోకి సూర్య 'కంగువ'.. స్ట్రీమింగ్ ఎప్పుడంటే.?




తొలిఅడుగు, సినిమా :తమిళ అగ్ర కథానాయకుడు సూర్య ప్రధాన పాత్రల్లో నటించిన పీరియాడిక్ యాక్షన్ డ్రామా కంగువ . స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ ఈ సినిమాను నిర్మించగా.. సిరుత్తై శివ దర్శకత్వం వహించాడు. ఈ చిత్రం నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు వచ్చిన విషయం తెలిసిందే. ఫస్ట్ షో నుంచే ఈ మూవీకి మిక్స్‌డ్ టాక్ రావడంతో బాక్సాఫీస్ వద్ద ఘోర పరజయం అందుకుంది. విడుదలై నెల కూడా కాకుండానే ఈ చిత్రం ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకుంది.

ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం డిసెంబర్ 08 నుంచి తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు వెల్లడించింది. దిశా పటానీ, బాబీ డియోల్, యోగి బాబు కీలక పాత్రల్లో నటించగా.. దేవిశ్రీప్రసాద్ సంగీతం అందించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. రష్యాకు చెందిన కొందరు శాస్త్రవేత్తలు కొందరు పిల్లలను బంధించి, వారిపై ప్రయోగాలు చేస్తుంటారు. వారి నుంచి ఓ పిల్లాడు తప్పించుకోవడంతో ఈ కథ మొదలవుతుంది. తప్పించుకున్న పిల్లాడు ఫ్రాన్సిస్(సూర్య) దగ్గరకు చేరతాడు. ఆ పిల్లాడెవరో ఫ్రాన్సిస్‌కి తెలీదు. కానీ ఇబ్బందుల్లో ఉన్నాడని అర్థం చేసుకుంటాడు. రష్యన్ దుండగలు ఆ పిల్లాడ్ని వెంబడిస్తుంటారు. ఫ్రాన్సిస్ కాపాడుతుంటాడు. అసలు ఆ పిల్లాడెవరు? ఫ్రాన్సిస్ దగ్గరకే ఎందుకు చేరాడు? ఫ్రాన్సిస్‌కీ ఈ పిల్లాడికీ ఉన్న సంబంధం ఏంటి? అసలు 'కంగువ' అంటే ఎవరు? ఈ ప్రశ్నలన్నింటికీ సమాధానమే మిగతా కథ.

## అవును.. డిసెంబర్ 22న నా పెళ్లి : స్టార్ షట్లర్



తొలిఅడుగు డెస్క్ : భారత బ్యాడ్మింటన్ స్టార్, డబుల్ ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు త్వరలో పెళ్లి పీటలు ఎక్కబోతున్న విషయం తెలిసిందే. హైదరాబాద్‌కు చెందిన 29 ఏళ్ల వెంకట దత్త సాయి ని సింధు మనువాడనుంది. ఈ నేపథ్యంలో తన పెళ్లి గురించి స్టార్ షట్లర్ తొలిసారి స్పందించారు. ఇటీవలే ఓ కార్యక్రమంలో పాల్గొన్న సింధును విలేకరులు పెళ్లి గురించి ప్రశ్నించారు. ఇందుకు ఆమె స్పందిస్తూ.. 'అవును, ఈనెల 22న నేను పెళ్లి చేసుకోబోతున్నాను' అంటూ సమాధానమిచ్చారు. కాగా, సింధు పెళ్లి చేసుకునే వెంకట దత్త సాయి.. పోసిడెక్స్ టెక్నాలజీస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఈ విషయాన్ని ఆమె తండ్రి పీవీ రమణ రెండు రోజుల క్రితం ప్రకటించిన విషయం తెలిసిందే. 'మా రెండు కుటుంబాలకు ఎప్పటి నుంచో పరిచయం ఉంది. కానీ నెల క్రితమే పెళ్లి ఖాయమైంది. జనవరి నుంచి సింధు వరుస టోర్నీలు ఆడబోతోంది. అందుకే సాధ్యమైనంత తొందరగా పెళ్లి చేయాలని భావించాం. డిసెంబర్ 22న పెళ్లి వేడుక జరిపించేయాలని ఇరు కుటుంబాలు నిర్ణయించుకుని ముహూర్తం పెట్టించాం. 24న హైదరాబాద్‌లో రిసెప్షన్ ఉంటుంది. వచ్చే సీజన్ చాలా ముఖ్యమైనది కాబట్టి సింధు త్వరలోనే ప్రాక్టీస్ కూడా మొదలుపెడుతుంది' అని ఆమె తండ్రి పీవీ రమణ తెలిపారు. వీరి వివాహం ఈనెల 22న ఉదయ్‌పూర్‌లో అంగరంగా వైభవంగా జరగనుంది. ఇక డిసెంబర్ 20న సింధు పెళ్లి వేడుకలు మొదలు కానున్నాయి.

## దెబ్బతీసిన స్టార్క్.. ఇండియా 180 ఆలౌట్



తొలిఅడుగు డెస్క్: ఆస్ట్రేలియా బౌలర్ మిచెల్ స్టార్క్ ఇరగదీశాడు. భారత్‌తో అడిలైడ్‌లో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో.. కెరీర్ బెస్ట్ పర్ఫార్మెన్స్ ఇచ్చాడు. ఇండియా తన ఫస్ట్ ఇన్నింగ్స్‌లో 180 పరుగులకే ఆలౌటైంది. అయితే స్టార్క్ 48 పరుగులు ఇచ్చి ఆరు వికెట్లను తన ఖాతాలో వేసుకున్నాడు. అయితే ఇవాళ ఫస్ట్ బాల్ నుంచే స్టార్క్ టాప్ గేర్‌లో ఉన్నాడు. ఇన్నింగ్స్ ప్రారంభమైన తొలి బంతికే జైస్వాల్‌ను పెవిలియన్‌కు పంపించాడు. స్టార్క్ స్వింగ్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో బ్యాటర్లు ఇబ్బందిపడ్డారు. టాస్ గెలిచి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న ఇండియాకు.. ఆసీస్ పేసర్లు గట్టి షాక్ ఇచ్చారు. క్రమక్రమంగా రోహిత్ సేన వికెట్లను కోల్పోయింది. తొలి సెషన్‌లో 82 రన్స్‌కు నాలుగు వికెట్లు కోల్పోగా, రెండో సెషన్‌లో 98 రన్స్ చేసి మిగితా ఆరు వికెట్లను కోల్పోయింది ఇండియా. కేవలం 44.1 ఓవర్లలోనే ఇండియా ఫస్ట్ ఇన్నింగ్స్‌ను ముగించేసింది. ఇండియన్ బ్యాటర్లలో నితీశ్ కుమార్ రెడ్డి అత్యధికంగా 42 పరుగులు చేశాడు. రాహుల్ 37, గిల్ 31, పంత్ 21, అశ్విన్ 22 రన్స్ చేశారు. స్టార్క్ ఆరు వికెట్లు తీసుకోగా, కమ్మిన్స్-బోలాండ్‌లు చెరి రెండేసి వికెట్లను తమ ఖాతాలో వేసుకున్నారు.

## కలిసిరాని మిడిల్ ఆర్డర్ .. తొలి ఇన్నింగ్స్‌లో రోహిత్ శర్మ ఫ్లాప్



తొలిఅడుగు డెస్క్: ఆస్ట్రేలియాతో అడిలైడ్‌లో జరుగుతున్న డే అండ్ నైట్ టెస్టులో టీమిండియా కష్టాల్లో పడింది. ఇవాళ డిన్నర్ తర్వాత ఇండియా అయిదో వికెట్‌ను కోల్పోయింది. కెప్టెన్ రోహిత్ శర్మ కేవలం 3 రన్స్ చేసి.. బోలాండ్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూ ఔటయ్యాడు. పెర్త్ టెస్టుకు గైర్హాజరు అయిన రోహిత్.. రెండో టెస్టులో మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. ఆరవ బ్యాటర్‌గా కోహ్లీ అవుటైన తర్వాత రోహిత్ క్రీజ్‌లోకి వచ్చాడు. కానీ ఆసీస్ స్పీడ్‌స్టర్లను ఎదుర్కోవడంలో రోహిత్ సక్సెస్ కాలేకపోయాడు. జైస్వాల్, రాహుల్ ఓపెనింగ్ జోడిని బ్రేక్ చేయవద్దు అన్న ఉద్దేశంతో రోహిత్ రెండో టెస్టుకు మిడిల్ ఆర్డర్‌లో బ్యాటింగ్‌కు దిగాడు. తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు తొలి సెషన్‌లో తొలి బంతికే జలక్ తగిలింది. స్టార్క్ వేసిన ఫస్ట్ బాల్‌కే జైస్వాల్ డకౌటయ్యాడు. ఇక ఆ తర్వాత గిల్, రాహుల్ కాసేపు ఆసీస్ స్పీడ్ బౌలర్లను ఎదుర్కొన్నారు. 69 రన్స్ వద్ద రెండో వికెట్ కోల్పోయింది భారత్. రాహుల్ 37 రన్స్ చేసి నిష్క్రమించాడు. అయితే ఆ తర్వాత కోహ్లీ, గిల్ కూడా వెంటవెంటనే పెవిలియన్ చేరుకున్నారు. గిల్ 31 రన్స్ చేయగా, కోహ్లీ ఏడు పరుగులకు ఔటయ్యారు. ప్రస్తుతం పంత్, నితీశ్ రెడ్డి క్రీజ్‌లో ఉన్నారు. తాజా సమాచారం ప్రకారం ఇండియా 30 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 94 రన్స్ చేసింది.

## మాకు అరెస్టులు, కేసులు కొత్తేం కాదు

**– నంగునూరు మండల మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి**



తొలి అడుగు, నంగునూరు, డిసెంబర్ 06 : తెలంగాణ రాష్ట్రంలో సాధ్యం కానీ హామీలు ఇచ్చి గద్దెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చక ప్రజలను మభ్యపెడుతున్నారని ఎద్దేవ చేశారు. రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం అని చెప్పి రాక్షస పాలన నడుస్తుందని అన్నారు. ప్రశ్నించే గొంతులను అణచివేస్తే ఉవ్వెత్తున ఉద్యమం చేస్తామని అన్నారు. పాడి కౌశిక్ రెడ్డి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అరెస్టుల పేరుతో ఇబ్బంది చేస్తే సిద్దిపేట గడ్డ నుంచి మరోసారి తెలంగాణ ఉద్యమం కోసం చేసిన విధంగా ఉద్యమం చేస్తామని అన్నారు తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది తెలంగాణ ఉద్యమం తోనే మాకు ఉద్యమాలు కొత్త కాదు కేసులు కొత్తేం కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేసి ప్రజల ముందుకు రావాలి కానీ గ్యారంటీలు అమలు చేయక రాష్ట్రంలో రాక్షస పాలన నడిపిస్తున్నారని అన్నారు. రైతులకు రుణమాఫీ కాలేదు జాడే లేదు కల్యాణ లక్ష్మి ఒసే లేదు గృహలక్ష్మి ఇచ్చేది లేదు అని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**– దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి**

తొలి అడుగు, సిద్దిపేట జిల్లా, డిసెంబర్ 06 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం నూతనంగా ఎన్నికైన యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని లిదుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా యువజన కాంగ్రెస్ కు ఇటీవలె ఎన్నికలు నిర్వహించారు. బుధవారం ఎన్నికల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు సిందం శశికాంత్ , దుబ్బాక అసెంబ్లీ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు సయ్యద్ హుస్సేముద్దీన్ దుబ్బాక అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బురాని శ్రీకాంత్ , దాసరి ప్రఫుల్, జనరల్ సెక్రెటరీ బొల్ల ప్రశాంత్ దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని మండలల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులకు ఉపాధ్యక్షులు జనరల్ సెక్రెటరీ లకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులను, ఉపాధ్యక్షులను, శాలువా, బొకేలతో సన్మానించి అభినందించారు. నూతన కమిటీ యువజనులు నిత్యం ప్రజల్లో ఉంటూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయానికి యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని చెరుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాల్లో దుబ్బాక నియోజకవర్గం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## మారుతి కార్ల ధరలు మరింత పైకి 4 శాతం వరకు పెంచబోతున్న సంస్థ

న్యూఢిల్లీ, తొలి అడుగు, : కార్ల తయారీలో అగ్రగామి సంస్థయైన మారుతి సుజుకీ కూడా కొనుగోలుదారులకు షాకిచ్చింది. నూతన సంవత్సరంలో వాహనాలు కొనుగోలు చేసేవారి జేబులకు మరిన్ని చిల్లులు పడనున్నాయి. జనవరి నుంచి కార్ల ధరలను 4 శాతం వరకు పెంచుతుండటమే ఇందుకు కార ణం. ఉత్పత్తి వ్యయం పెరగడంతోపాటు నిర్వహణ ఖర్చులు అధికమవడం వల్లనే కార్ల ధరలు పెంచాల్సి వస్తున్నదని కంపెనీ బీఎస్ఈకి సమాచారం అందించింది. సంస్థ తీసుకున్న తాజా నిర్ణయంతో ఆయా మాడళ్లు నాలుగు శాతం వరకు పెరగనున్నాయి. ఫారెక్స్ మార్కెట్లో కరెన్సీ హెచ్చుతగ్గుదలకారణంగా సంస్థపై పడుతున్న అదనపు భారాన్ని తగ్గించుకోవడంలో భాగంగా కొంతమేర ధరలు పెంచినట్లు కంపెనీ వర్గాలు వెల్లడించాయి. ప్రస్తుతం సంస్థ ఆల్టో నుంచి మల్టీ-యుటిలిటీ వాహనమైన ఇన్విక్టో మాడల్‌ను దేశీయంగా విక్రయిస్తున్నది. ఇప్పటికే హ్యుందాయ్ మోటర్ రూ.25 వేల వరకు ధరలు పెంచగా, లగ్జరీ కార్ల తయారీ సంస్థయైన మెర్సిడెజ్-బెంజ్, బీఎండబ్ల్యూ, ఆడీలు తమ వాహన ధరలు పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి కూడా.